

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 15 నవంబర్ 2025 పేజీలు 8

జలాశయాల గణన అత్యంత జాగ్రత్తగా

# నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మేజర్ న్యూస్,నల్గొండ జిల్లా బ్యూరో:** నీటి భద్రతను మెరుగుపరిచి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి సహకరించే “7 వ చిన్న తరహా నీటి వనరుల గణన అలాగే 2 వ జలాశయాల గణన” కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో “7 వ చిన్న తరహా సాగునీటి వనరుల గణన , 2 వ జలాశయాల గణన కార్యక్రమం” పై ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న మైనర్ ఇరిగేషన్ వనరులు, కుంటలు, ఆనకట్టలు, అలాగే ఉపరితల నీటి పథకాలను గుర్తించి వాటి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, వాటి నీటి భద్రతను మెరుగు పరచడానికి వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి చేయాల్సిననీటివనరుల పునరుద్ధరణ,అభివృద్ధికార్యక్రమాలను రూపొందించేందుకు, అలాగే జాతీయస్థాయిలో డేటా బేస్ ను అభివృద్ధి చేసే నిమిత్తం నీటి వనరుల గణన చేపట్టడం జరుగుతున్నదని కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు 1986 నుండి 6 సార్లు ఈ గణన చేయడం జరిగిందని, 2025- 26 సంవత్సరానికి సంబంధించి 7 వ గణన చేయాల్సి ఉందని చెప్పారు . ఇందుకుగాను (మిగతా వార్త 2వ పేజీలో)



- ఐదేళ్ల లోపు చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం
- ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సన్నాహాలు పూర్తి
- వైద్య, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పథకం అమలు

## చిన్నారుల కోసం కొత్త పథకం

# ‘బాల భరోసా’

**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ సంక్షేమ పథకాల అమలులో మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ఐదేళ్ల లోపు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ‘బాల భరోసా’ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుడుతోంది. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చిన్నారులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు సమాచారం. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిలపై ఇటీవల అంగన్వాడి సిబ్బంది ద్వారా ప్రభుత్వ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సుమారు రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది చిన్నారులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. ఇందులో నల్గొండ జిల్లాకు చెందిన చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతుండగా, మరి కొంతమంది వినికిడి, దృష్టిలోపాలు వయసుకు తగిన ఎదుగుదల లేకపోవడం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇలా గుర్తించిన చిన్నారులందరికీ అండగా నిలిచేందుకే తెలంగాణ సర్కార్ ‘బాల భరోసా’ పథకాన్ని రూపొందించినట్లు తెలుస్తుంది. ఈ పథకం కింద వైకిల్ ఎంతో బాధపడే చిన్నారులకు ఉచితంగా శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తారు. వినికిడి లోపం ఉన్నవారికి అవసరమైన పరికరాలను అందిస్తారు. దీంతోపాటు ఇతర వైద్య సేవలను కూడా పూర్తిగా ఉచితంగా కల్పించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖలో సంయుక్తంగా ఈ పథకాన్ని పర్యవేక్షించనున్నాయి. ‘బాల భరోసా’ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం దీనిని ఆరోగ్యశ్రీకి అనుసంధానం చేయాలని నిర్ణయించింది. (మిగతా వార్త 8వ పేజీలో)

## డిసిసిబి సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలి

**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని డిసిసిబి కేంద్ర బ్యాంకులో వారం రోజులపాటు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ కుంభ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.సహకార వారోత్సవాల్లో భాగంగా డీసీసీబీ కేంద్రబ్యాంకులోజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వారోత్సవాలను విజయవంతం కోసం సిబ్బంది,వ్యవస్థాపకులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి డిసిసిబి పురోగతిపై సమీక్ష నిర్వహించారు.రాబోయే రోజులలో నల్లగొండ డిసిసిబిని అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళిక రచిస్తున్నట్టు వెల్లడించారు.నలగొండ డిసిసిబిని పురోగతిలో నిలిపేందుకు రూ.4వేల కోట్లు రీచ్ కావాలని టార్గెట్ పెట్టుకున్నట్టు,దీనిలో భాగంగా ఇప్పటివరకు రూ.3వేల 500 కోట్లు సేకరించినట్టు ప్రకటించారు.ఈ సంవత్సరం తీసేసి రూ.60 కోట్ల లాభాల్లో ముందుకు పోవాలని కృత నిశ్చయంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు.దీనికి సహకార సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరిస్తున్నట్టు ప్రకటించారు.నల్లగొండ జిల్లాలో సహకార బ్యాంకు అభివృద్ధి కోసం సహకార కుబేర కార్యక్రమం లాంటి నూతన కార్యక్రమాన్ని చేపట్టినట్టు దీనికి రూ.100 కోట్లు డిసెంబర్ 31 వరకు డిపాజిట్ సేకరించాలని టార్గెట్ పెట్టుకున్నట్టు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.20 కోట్లు సేకరించామన్నారు.సహకార బ్యాంకు ద్వారా కాకుండా బంగారం పై మిత్తి తక్కువతో గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించనున్నారు.దీంతోపాటు హౌసింగ్ రుణాలు,ఎడ్యుకేషన్, సెల్ఫ్ హెల్ప్ రుణాలు అందిస్తున్నామన్నారు.మహిళా సంఘాల రుణాలు అందించడానికి ఉమ్మడి మూడు జిల్లాల డిఆర్డిఏ పీడీలు,ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి లను మా సిబ్బంది కలుస్తున్నట్టు ప్రకటించారు. రాబోయే రోజులలో నల్లగొండ డిసిసిబిని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిరుపేలా కృషి చేస్తున్నామన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలోకరీంనగర్ మొదటి స్థానంలో నల్లగొండ రెండో స్థానంలో ఉందన్నారు.కరీంనగర్ను అధిగమించి



నల్గొండ మొదటి స్థానం తీసుకురావడం కోసం కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.నల్లగొండ డిసిసిబి ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 41 బ్రాంచీలలో రైతులకు రుణాలు సేవలు అందిస్తున్నామన్నారు. వచ్చే నెలలో నూతన బ్రాంచీలు ప్రారం భించనున్నామన్నారు.నూతనబ్రాంచీలుచిలుకూరు, మోతే, శాలిగౌరారం,పెద్దవూర,నాంపల్లి మిర్యా లగూడ బ్రాంచ్లుప్రారంభించనున్నట్టు వెల్లడించారు.

సూర్య విలేకరులు కావలెను

నల్లగొండజిల్లాలో డిండి, దేవరకొండ రూరల్, మల్లెపల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగులపల్లి
సూర్యాపేట జిల్లాలో మోతే, అనంతగిరి, కోదాడ రూరల్
విలేకరులుగా పనిచేయుటకు ఆసక్తి ఉన్నవారు ఈ దిగువన ఉన్న ఫోన్ నంబర్కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# జలాశయాల గణన అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

నల్గొండ జిల్లాలో ఉన్న చిన్నతరహా నీటిపారుదల పథకాలు, తుంపర్ల సేద్యం, బిందు సేద్యం, ఉపరితల జల పథకాలు, మధ్యతరహా గొట్టపు బావులు , ఉపరితల నీటి షెడ్యూల్ పథకాలను, నిలువ నీటి పథకాలను, చెరువులు, ఇతర పథకాలను లెక్కించడంతోపాటు , రెండవ జలాశయాల గణన లో భాగంగా జలాశయాలను గణన చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. దీని ద్వారా ప్రస్తుతం మైనర్ ఇరిగేషన్ వనరుల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఈ గణన ఉపయోగ పడుతుందన్నారు. అంతేకాక వనరులను పునరుద్ధరించడానికి ఉపయోగపడుతుందని, అందువల్ల వనరుల పునరుద్ధరణ, రైతులకు నీటి భద్రతతో పాటు,నీటి వాడకం సామర్థ్యం పెరిగితే వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని గణన కార్యక్రమాన్ని పూర్తి అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఇన్చార్జి సిపిఓ, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రామచంద్రారెడ్డి, ఎలక్ట్రిసిటీ అధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజ రయ్యారు.నీటి భద్రతను మెరుగుపరిచి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి సహకరించే “7 వ చిన్న తరహా నీటి వనరుల గణన అలాగే 2 వ జలాశయాల గణన” కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో “7 వ చిన్న తరహా సాగునీటి వనరుల గణన , 2 వ జలాశయాల గణన కార్యక్రమం” పై ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న మైనర్ ఇరిగేషన్ వనరులు, కుంటలు, ఆనకట్టలు, అలాగే ఉపరితల నీటి పథకాలను గుర్తించి వాటి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, వాటి నీటి భద్రతను మెరుగు పరచడానికి వ్యవసాయ ఉత్పా దకత పెంచడానికి చేయాల్సిన నీటి వనరుల పునరుద్ధరణ ,అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించేందుకు, అలాగే జాతీయస్థాయిలో డేటా బేస్ ను అభివృద్ధి చేసే నిమిత్తం నీటి వనరుల గణన చేపట్టడం జరుగుతున్నదని కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు 1986 నుండి 6 సార్లు ఈ గణన చేయడం జరిగిందని, 2025- 26 సంవత్సరానికి సంబంధించి 7 వ గణన చేయాల్సి ఉందని చెప్పారు . ఇందుకుగాను నల్గొండ జిల్లాలో ఉన్న చిన్నతరహా నీటిపారుదల పథకాలు, తుంపర్ల సేద్యం, బిందు సేద్యం, ఉపరితల జల పథకాలు, మధ్యతరహా గొట్టపు బావులు , ఉపరితల నీటి షెడ్యూల్ పథకాలను, నిలువ నీటి పథకాలను, చెరువులు, ఇతర పథకాలను లెక్కించడంతోపాటు , రెండవ జలాశయాల గణన లో భాగంగా జలాశయాలను గణన చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. దీని ద్వారా ప్రస్తుతం మైనర్ ఇరిగేషన్ వనరుల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఈ గణన ఉపయోగ పడుతుందన్నారు. అంతేకాక వనరులను పునరుద్ధరించడానికి ఉపయోగపడుతుందని, అందువల్ల వనరుల పునరుద్ధరణ, రైతులకు నీటి భద్రతతో పాటు,నీటి వాడకం సామర్థ్యం పెరిగితే వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని గణన కార్యక్రమాన్ని పూర్తి అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఇన్చార్జి సిపిఓ, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రామచంద్రారెడ్డి, ఎలక్ట్రిసిటీ అధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బాల బాలికలకు రక్షణ కవచం పోక్సో చట్టం

హుజూర్ టౌన్, మేజర్ న్యూస్ః



సమాజంలో బాల బాలికల పై జరుగుతున్న అకృత్యాలు దౌర్జన్యాలకు రక్షణ కవచం ఫోక్సో చట్టం అని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ ఎస పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం గా ప్రతి పౌరుడికి కొన్ని హక్కులు వాటితో పాటుగా కొన్ని పరిమితులను నిర్దేశించడం జరిగిందని ఎదుటి వ్యక్తి హక్కును కాల రాసినా అందుకు ప్రయత్నించినా చట్ట ప్రకారం శిక్షార్హమన్నారు. అలాగే మైనర్ బాల బాలికల చేత వెట్టి చాకిరి చేయించడం పనులలో పెట్టుకోవడం వెట్టిచాకిరి చేయించడం కొరకు వారిని వేరే ప్రాంతాలకు తరలించడం లాంటి చర్యలు చట్ట ప్రకారం తీవ్ర శిక్షార్హమన్నారు. బాల బాలికలకు నిర్బంధ ఉచిత విద్య, వైద్యం, నివాస సదుపాయం కల్పించే ఏర్పాట్లు రాజ్యాంగం ద్వారా సంక్రమించాయన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాల తీవ్రత కూడా అధికంగాపెరిగిందని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు తన జీవిత భవితవాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యసాధన కొరకు బాగా శ్రమించి కష్టపడి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు భూక్య నాగేశ్వరరావు, షేక్ సైదా హుస్సేన్ ఏఎస్ఐ బలరామిరెడ్డి తదితరులు విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ మొహమ్మద్ జానీ, వెంకటయ్య, కేవీ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, జయమ్మ, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికి శాలువా బొకేలతో సత్కరించారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్ః**యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్.వీ.ఎన్ డిజిటల్ హైస్కూల్, వండర్ కిడ్స్ ప్లే స్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ,విద్యార్థులు దేశ నాయకుల వేషధారణ లో అలరించారు. స్కూల్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశేష వేషధారణలో అలరించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇటీవల ఐఐటి ఒలంపియాడ్ పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అభినయ చారిని అభినందించారు. అదే విధంగా కబడ్డీ నేషనల్ కాంపిటీషన్స్ కు ఎంపికైనా రాకేష్, శ్రీకాంత్, సాయి, ప్రకాష్ లను కూడా సన్మానించారు.

## హెచ్ ఐ వి బాదితులకు పౌష్టికాహారం అందజేత

**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ః**అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో తాటి మురళి సహకారంతో హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం అందజేశారు.రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు ఎం శ్రీనివాసరెడ్డి, డా. హర్షలు మాట్లాడుతూ చిన్నారులు అధైర్య పడకుండా మందులు వాడుతూ చికిత్స పొందుతూ ఉత్సవంతంగా మంచి చదువులు చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు కోరారు.రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేస్తం సొసైటీ అధ్యక్షుడు కే వెంకన్న, పిల్లలు,నిరుత్సాహానికి గురికాకుండా మందులతో పాటు, మంచి పౌష్టికాహారం తీసుకొని ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కలిసిమెలిసి కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో నేస్తం సొసైటీఅధ్యక్షుడు కె.వెంకన్న,సొసైటీ మేనేజర్ జలీత,మధు,పి.ఎల్. శ్రీనివాస్,సైదులు,రవి, హెచ్ఐవి బాధితులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**నాగారం, మేజర్ న్యూస్**: నాగారం మండలంలోని డి.కొత్తపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చాచా నెహ్రు జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు.నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు.వివిధ రకాల ఆటల పోటీలు,నృత్య ప్రదర్శనలు,వేషధారణలతో విద్యార్థులు అలరించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కడారి శోభ హెచ్ఎం జానకి మరియు ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు.

## బీహార్‌లో ఎన్డీయే విజయం పట్ల బిజెపి సంబరాలు



**నార్కెట్‌పల్లి , మేజర్ న్యూస్ః** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా నార్కెట్‌పల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో శుక్రవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలు భారతీయ జనతా పార్టీ వెంట ఉన్నరు అనడానికి బీహార్ ఎనికలే నిదర్శనం అని ఆయనఅన్నారు అనంతరం టపాకాయలు కాల్చి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్,మాజీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్ ,మండల ఉపాధ్యక్షుడు నోముల రాజు ,ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్, సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కర్ రావ్, ముంత నర్సింహా,మండల కార్యదర్శి తోటకూరి శివకుమార్, నడింపల్లి పార్థసారథి, పాలకూర రమేష్,పల్లెర్ల నాగరాజు, ప్రశాంత్,రావుల తిరుమలేష్,చెరుకు శివ,ఇట్టబోయిన మహేష్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**వలిగొండ, మేజర్ న్యూస్ః**బాలల దినోత్సవం సందర్భంగా వలిగొండ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ - యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా లోతుకుంట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దుర్గా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. శిరీష హాజరయ్యారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఖాతాలో మరో ఘనవిజయం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః** కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖాతాలో మరో ఘన విజయం జరిగిందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి జూబ్లీహిల్స్ ఓటర్స్ స్పష్టమైనటువంటి తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు జారి, ఇంద్రమ్మ ఇండ్లు ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ .రైతుబంధు ,మహిళలకు బ్యాంకు రుణాలు విజయము సాధించేందుకు తోడ్పడ్డాయని అన్నారు.జూబ్లీహిల్స్ ఓటర్స్ మునుపెన్నడు లేనివిధంగా జూబ్లీహిల్స్ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా 25,000 అత్యధిక ఓట్లభారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గణ విజయాన్ని కైవసం చేస్తుందని అన్నారు.

## ఘనంగా తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, చండూరు మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ సర్పంచ్ జాల వెంకన్న,తాటికొండ సైదులు,ఎండి అన్వర్,మక్కెన అప్పారావు, ధాం యాదయ్య, బొల్లం మహేష్,తీగల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బాలలతో గడిపిన జిల్లా ఎస్పీ నరసింహా



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఎస్పీ నరసింహ హాజరై వారితో మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానం.- నేటి బాలలే రేపటి పౌరులు.- ఉన్నత లక్ష్యం, నిరంతర సాధనతో మంచి విజయాలు సాధ్యం. ఈనాటి సమాజ స్థాపనకోసం బాటలు వేసిన మహానుభావులను స్మరించుకోవడం మన కర్తవ్యం అన్నారు విద్యార్థులతో గడిపి భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులతో కలిసి ఆయనను స్మరించడం జరిగినది. ఈనాటి అభివృద్ధి చెందిన శాంతియుత సమాజం పురోగతి చెందిన భారతదేశం కోసం ఎందరో మహానుభావులు కృషి చేశారన్నారు. విద్యార్థులు యువత ఎవరు కూడా చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో నడిచి క్రమశిక్షణతో, నిరంతరం సాధన చేసి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కృషి చేస్తే మంచి విజయాలు సాధిస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు మిఠాయిలు మంచి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోహుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, గరిడేపల్లి ఎస్సై నరేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**నడిగూడెం మేజర్ న్యూస్ :** నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు దేశ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు, కవులు, రచయితలు, మిలటరీ, డాక్టర్, పోలీస్, భరతమాత, రాణి రుద్రమదేవి, భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,అల్లూరి సీతారామరాజు ల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ మహేష్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు,సిరాజ్, రాంబాబు,లక్ష్మి, మల్లిక,రజియా, త్రివేణి,నాగమణి, స్వప్న,జ్యోతి,విజయ, సాజిద,వీరకుమారి ,శైలజ, భవాని,నిషిత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



**చిట్యాల,మేజర్ న్యూస్:** జూబ్లీహిల్స్ ఎన్నికలఫలితాలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో శుక్రవారం చిట్యాల పట్టణం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం , కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, ఇబ్రహీం, చిరబోయిన యాదయ్య, బట్టు ఐలేష్, పోషబోయిన నరసింహ జైమిడాల మధు ,కోనేటి ఎల్లయ్య, ఆవుల సుందర్, సాగర్, నాగరాజు, జిట్టా శ్రీకాంత్ ,రెముడాల నరసింహ, జిట్ట స్వామి, సాగర్ల నాగరాజు పాల్గొన్నారు.

## అంగన్వాడికి స్పీకర్ బహూకరణ



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** బాలల దినోత్సవ సందర్భంగా పెంచికల్ దిన్న అంగన్వాడీ కేంద్రం 1 నందు శుక్రవారం నాడు స్పీకర్ ను పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ అతని కుమారుడు లిఖిత్ సాయి లు అంగన్వాడి ఉపాధ్యాయులు సుగుణ కుమారికి అందజేశారు. అక్కడ చదువుకునే విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**బీబీనగర్,మేజర్,న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలారు. బాణ సంచా పేల్చి సంబరాలు చేసుకుని,స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్,మండల కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్,సామల వేణు,టంటం రఘు,రొడ్డ శ్రీనివాస్,నరేష్,మంగ లింగేష్,నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,కాసుల రఘునందన్ గౌడ్,నారగొని మహేష్ గౌడ్,ఉప్పలాంచి శ్రీకాంత్,సోమ శివకుమార్,పంజాల వేణు,పొట్ట శరత్,పంజాల సదానంద గౌడ్,పాముకుంట్ల రామాంజనేయులు, లక్మన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారజాతను జయప్రదం చేయాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** శుక్రవారం నాడు సీపీఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ చింతపల్లి మండల సమితి సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని. యాదగిరిరావు మాట్లాడుతూ.. 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు, ఛలో ఖమ్మం,బహిరంగసభ ప్రచార జాతలో భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాలనర్సింహ్మా, ఎమ్మెల్సీ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి .సత్యం నాయకత్వాన నవంబర్ 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ సమావేశం చేపూరి .వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే .వెంకటయ్య, మండలసహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు,కార్యవర్గ సభ్యులు మల్లోజు.శేఖరాచారి, వేముల. బుచ్చయ్య, పల్లపు .లక్ష్మయ్య, షేక్ .శంశోద్దిన్, మండల కౌన్సిల్ సభ్యులు ఇద్ది .రాములు, వింజమూరి .నర్సింహ్మా, బచ్చనమోని. వెంకటయ్య, కానూరి వీరయ్య, సత్తయ్య, , నల్లగాసు బాబు, గుణమోని రాములు, కుర్మేటి రాములు, కుర్మేటి కృష్ణయ్య , రామాచారి, జక్కుల మల్లేశ్, యాచారం శ్రీశైలం, నేతాళ్ళ సైదులు, కంబాలపల్లి లక్ష్మయ్య, రాఘవేంద్ర, వెంకటయ్య, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కేంద్ర కార్యాలయం లో శుక్రవారం 72వ సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సహకార వారోత్సవ జెండాను బ్యాంకు వైస్చైర్మన్ భారతరాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సహకార సంస్థలు విశేష తోడ్పాటు నందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తడక రమేష్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, సూరేపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాట భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బిట్ల భాస్కర్, మక్తాల నర్సింహ సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు లాభం



**మేజర్ న్యూస్, పీఏ పల్లి:** ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మెరుగైన లాభాలు ఉంటాయని పీఏ పల్లి పిఎసిఎస్ చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి అన్నారు పీఏ పల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు మార్కెట్ యార్డ్ లో సహకార ఉద్యాన శాఖ నల్గొండ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు తక్కువ నీటితో తక్కువ పెట్టుబడితో ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని , మూడు సంవత్సరాలు కష్టపడితే అటు తర్వాత నెల నెల ఎకరానికి 20000 వరకు ఆదాయం వస్తుందని ఆయన పేర్కొన్నారు రైతులు పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని ఆర్థికంగా రాణించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సీతారామ నాయక్ పీఏ పల్లి సీఈవో ప్రభాకర్ దేవరకొండ డివిజన్ ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ బాజీ ఆర్టికల్చర్ హెచ్ ఈ ఓ బి ఎల్లయ్య పతాంజలి ప్రకాష్ పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ పాల్వాయి రంగారెడ్డి పిల్లి మల్లయ్య డైరె క్టర్ రమేష్ ఆంజనేయులు బిక్షం అంకుల్ మహేష్ రైతులు బొలిగొర్ల ఇందిరమ్మ అంజయ్య కొండమీది ఇందిరా పాపయ్య ఎస్ రవి బి కోటి ఉప్పల కోటేశ్వర్ పరమేష్ బొలి గొర్ల లింగయ్య కమాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ



**నడిగూడెం మేజర్ న్యూస్ :** తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు కంప్యూటర్ బహుకరించారు.నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 - 2005 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 35 వేల రూపాయల విలువగల కంప్యూటర్ ను పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవికి శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ను బహుకరించిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాంశాల ఉపాధ్యాయులు మీరాజుద్దీన్,వివిఎన్ చారి,వేపూరి పర్వతాలు,పూర్వ విద్యార్థులు మేకల గంగరాజు,షేక్ యాకూబ్, సందీప్,రఫీ,మునీరు, వీరబాబు,ఉపేందర్ పాల్గొన్నారు.

# ఈనెల 15న చలో కామారెడ్డి బీసీ సభను జయప్రదం చేయాలి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్‌:** ఈనెల 15వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ ఆక్రోశ సభ జరగనున్నదని, అట్టి సభకు ఈ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో బీసీలు హాజరై విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ధర్మ సమాజ పార్టీ నాయకులు ఆవిరేండ్ల నాగేంద్రబాబు బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య బీసీ నాయకులు గుర్రం మార్కండేయ చిలకరాజు శ్రీను, పిల్లలమర్రి పుల్లారావు ఎర్ర మాద చంద్రమౌళి కొమర్రాజు వెంకట్ పిలుపునిచ్చారు శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ ఆక్రోశ సభ కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూబీసీ రిజర్వేషన్లను షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా బిజెపి చేస్తున్న మోసాన్ని , బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ వైఖరిని నిరసిస్తూ ఈ సభ నిర్వహిస్తున్నట్లు వారు



తెలిపారు. ఈ సభా కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా బీసీ సోదరి సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్‌:** నేరేడుచర్ల లో అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం రోజు అన్న ప్రసాద దాత కొనతం చిన్న వెంకటరెడ్డి మంజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొణతం కృష్ణారెడ్డి, గురు స్వామి చిన్నపల్లి శ్రీనివాస్, బుజునూరు సైదిరెడ్డి, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, అయ్యప్ప స్వాములు మన్నెం దురా రావు,యారవ సురేష్, గుంజ సురేష్, బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి తిరుపతి రావు,మచ్చ శ్రీనివాస్,కిషోర్, సుఖేందర్,. సాయి,రవి, రాకేష్, గోపి, సంతో రెడ్డి, కమిటీ సభ్యులు ఉప్పల లక్ష్మారెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, అయ్యప్ప స్వాములు భక్తులు తాళ్ల సురేష్ రెడ్డి, కొణతం రాంరెడ్డి, అరెకృష్ణ రెడ్డి, రామ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి, రాంబాబు మహిళలు పాల్గొన్నారు.

## బ్యాగులు,నోట్ పుస్తకాలు పంపిణీ



నడిగూడెం మేజర్ న్యూస్ : బాలల దినోత్సవం పురస్కరించుకొని నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం స్పీక్ ఎరువుల కంపెనీ వారు పాఠశాల విద్యార్థులకు బ్యాగులు,నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం వారు కంపెనీ ప్రతినిధులను, డీలర్ ను అభినందించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఎన్ సునీల్ కుమార్,ఎండి ఆఫ్రిది,యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ఫెర్టిలైజర్స్ నిర్వాకుడు రేపాల పురుషోత్తం, రేపాల యాదగిరి, ముస్తఫా,పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువ నీరు వాగుల పాలు



**గరిడేపల్లి, మేజర్‌న్యూస్‌:** మండలంలోని పో నుగోడు రిజర్వాయర్ఎస్కేప్ ల ద్వారా విచక్షణ రహితంగా విడుదలవుతున్న సాగర్ నీళ్ల వలన పొలాల వద్ద నుండి ధాన్యం ట్రాక్టర్లకు నింపుకొనివాగు దాటాలంటే అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. రిజర్వాయర్ నుండి ఇరిగేషన్ అధికారులు తమ ఇష్టానుసారంగా దిగువకు నీటిని వదలడంతో ఉధృతంగా రావడంతో అబ్బిరెడ్డి గూడెం, లక్ష్మీపురం, పొనుగోడు పరెడ్డిగూడెం అప్పన్నపేట రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. వరి పొలాలు కోతకు వచ్చిన తరుణంలో అధికారులు ఇష్టానుసారంగా నీటిని విడుదల చేయడం వలన ఖాళీ ట్రాక్టర్లు వాగులో దిగబడిపోవడం జరుగుతుంది. పరిస్థితి ఇలా ఉంటే ధాన్యం లోడుతో వచ్చే ట్రాక్టర్లు ఎలా రావాలి అని ప్రశ్నార్థకంగా మారింది. దీనికి కారణం అధికారుల అవగాహన లోపమా లేదా యాతవాకిళ్ల రిజర్వాయర్ కు ఉన్న పవర్ ప్లాంట్ నిర్వాహకులతో కుమ్మక్కై వదులుతున్నారని అని రైతులు వాపోతున్నారు. కాలువల ద్వారా నీటిని అందించకుండా వాగుల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు చొరవ తీసుకొని నీటిని ఆపాలని వారు కోరారు.

## బాలల దినోత్సవ వేడుకలు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్‌:** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అభ్యాస్ హై స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ సీతారాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్తు భావితరాలకు ఆశాజ్యోతి మిగిలాలని కోరడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి స్కూల్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆటలు పాటల పోటీలు నిర్వహించడం జరిగింది పోటీలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బాలల దినోత్సవం



భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాల బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి ,ఉపాధ్యాయులు కళావతి ,ఉమా , అర్చిత, కుసుమాంజలి ,స్పందన, సంధ్యా రాణి ,భావనచంద్రిక ,స్వప్న, పావని ,సంతోష, మేఘమాల ,దీపన, శిల్ప, పూజ ,అంజలి, రమ్య, నందిని ,కీర్తన ఐశ్వర్య ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవం



**మునగాల, మేజర్ న్యూస్:** స్వతంత్ర భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థు లే ఉపాధ్యాయులుగా వారి సహ విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమానికి మునగాల మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ , ఎంపీ ఓ నరేష్ హాజరై అబాకస పరీక్షలో విద్యార్థినీ విద్యార్థులలో చక్కని ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. అదేవిధంగా స్వపరిపాలన దినోత్సవంలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన జన్మ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ ఉష రాణి, ప్రిన్సిపల్ అరవపల్లి శంకర్, ప్రభాకర్ రెడ్డి, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని రాయరావుపేట గ్రామంలో సర్వే నెంబర్ 178లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి రెండో దశ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా ఇండస్ట్రియల్ పార్కులో స్థానిదకులకు ఉపాధి కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాయరావుపేట గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన కుటుంబ సర్వే అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాకు ఆనుకొని ఉన్న ఈ గ్రామంలో ఇండ్ల స్థలాల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని,గ్రామ పేదలు సొంత ఇంటి స్థలం కొనుక్కోలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండో దశను వెంటనే ప్రారంభించాలన్నారు. రాయరావుపేటలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కులో స్థానిక యువతకు, మహిళలకు ఉపాధి కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి కంచిమేకల ఆంజనేయులు, నాయకులు బండ యాదగిరి, పోరు బోతుల సత్యనారాయణ,పండాల నరసింహ,గద్దె రాజు, కూకుట్ల మల్లేశం, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతు వారోత్సవాలను విజయవంతం చేయాలి..

**పీఏపల్లి, మేజర్ న్యూస్:** రైతు వారోత్సవాలో భాగంగా శుక్రవారం నాడు పీఏ పల్లి చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి పిఎసిఎస్ ఆవరణలో ఏడు రంగుల జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రజలకు పౌష్టికాహారాలకు సంబంధించిన పంటలు పండించి ఆర్థికపరంగా రైతులు రాణించాలని అన్నదాతలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామం నుండి దేశం వరకు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు మహిళలు పొదుపు సంఘాల తో పాటు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు సహకార పరపతి సంఘం నుండి రైతులకు వృత్తి కులాల వారికి సహకారాలు అందిస్తామన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరు పి ఎస్ ఎస్ బ్యాంకుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏ పల్లి పిఎసిఎస్ పిఏ సిఎస్ మాజీ చైర్మన్ పాల్వాయి రంగారెడ్డి పిల్లి మల్లయ్య స్టాఫ్ అసిస్టెంట్ బిక్షమయ్య మంకీస్ ఉదయ్ లావణ్య పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో చింతపల్లి మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు .అంగిేకుల.నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు. అదేవిధంగా గోడకొండ్ల, మాల్ వెంకటేశ్వర్ నగర్ లో సాగర్ హైవేపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారుల

# శతవసంతాల బహిరంగ సభను విజయవంతం చేయాలి

**గుండాల, మేజర్‌న్యూస్‌:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపెడ గ్రామంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి గూడెం వెంకటయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సిపిఐ శత వసంతాల ఉత్సవాలను గల్లీ నుండి ఢిల్లీ వరకు జెండాలు ఎగరవేస్తూ మండల కేంద్రంలో 100 జెండాలను కట్టాలని ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించాడు ఈనెల 21న సిపిఐ బస్సు యాత్రకు స్వాగతం పలకాలని నూతన సభ్యత్వాలను పునరుద్ధరించాలి శాఖ సమావేశం ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు.సిపిఐతెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం అనేక భూ పోరాటాలను చేసింది ఈ లక్షల ఎకరాలను భూమిని పంచిన ఘన చరిత్ర



సీపీఐ కుందని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే హరిచంద్ర మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మండల కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ శ్రీను స్వామి బిక్షం దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**గుండాల, మేజర్‌న్యూస్‌:** గుండాల మండలం బండ కొత్తపల్లి యుపిఎస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు పిల్లల తోటి సాంస్కృతిక కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో భారతదేశపు మొదటి ప్రధానమంత్రి చాచా నెహ్రూ కు ఘనంగా నివాళులు అర్పించారు ప్రతి విద్యార్థి నిత్యం నేర్చుకుంటూ ఉన్నత స్థానానికి ఎదగాలని అదే ఈ దేశానికి నిజమైన దేశభక్తి అని నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలన్న నెహ్రూ ఆలోచనలతో ముందు కెళ్లాలని పాఠశాల ఏపిపీసీ చైర్మన్ సోమలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్ర్మం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉషశ్రీ శ్రీధర్ తిరుపతి మౌనిక ప్రియాంక మరియు అంగన్వాడీ టీచర్ విక్టోరియా ఆయాలు సోమలక్ష్మి లలిత పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం. మేజర్ న్యూస్:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధం గా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి 17 సంవత్సరాలు మొట్ట మొదటి ప్రధానమంత్రిగా పనిచేసి పంచశీల సూత్రాలను అమలు చేసి దేశానికి ఎనలేని సేవ చేశారని, భారతరత్న అయ్యారని కొనియాడారు పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన వకృత్వ క్విజ్ మరియు చిత్రలేఖనము పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పశు ఔషధ బ్యాంక్ నకు విరాళం.



**కోదాడ, మేజర్ న్యూస్‌:** కోదాడ పట్టణానికి చెందిన గట్ల శ్రీనివాసరావు పశు ఔషధ తయారీ కంపెనీ నియోస్పార్క్ పశు ఔషధ బ్యాంక్ నకు ఆరు వేల రూపాయల విలువైన 32 వూండ్ ఫైట్ స్ప్రే ఔషధ సీసాలను శుక్రవారం కోదాడ పశు వైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్యకు అందజేశారు.

నోరులేని మూగజీవాల జంతువుల కోసం ఔషధాలను విరాళం ఇవ్వడం అభినందనీయం అని అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు.కార్యక్రమములో యజమాని గట్ల శ్రీనివాసరావు,సిబ్బంది చంద్రకళ, అఖిల్, సాగర్ పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో కార్యక్రమం



**త్రిపురరాం, మేజర్ న్యూస్:** బాలల దినోత్సవం సందర్భంగా త్రిపురారం మండలం కంపసాగర్ కస్తూరిబా స్కూల్లో ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ మల్లేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్లలు చదువును ఆయుధంగా మలుచుకోవాలని,ఆడపిల్లల చదువు, సంరక్షణ, ప్రాముఖ్యత,ఆడపిల్లలు నేడు భవిష్యత్తులో ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాల గురించి వివరించారు. విద్య అనే ఆయుధం తో ఏదైనా సాధించవచ్చు అని,ప్రతి ఆడపిల్ల జీవితం లో విద్య వెలుగును నింపుతుందని అన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకటమ్మ, విజయలక్మి,కస్తూరిబా ఎస్ఓ విజయలక్ష్మీ,నాగలక్ష్మీ,శైలజ,వనజ,హైమవతి, నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్ ఎల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం




**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :** మండల పరిధి కుంట్లగూడెం గ్రామ జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాలల్లో దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం, నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సుమరూ 138 విద్యార్థులకు డాక్టర్ జయంత్, డాక్టర్ నరేష్ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేసి సంబంధిత ఔషదాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ చేతులమీదగా అందజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలి పి అనిత,మజిబ్ అధ్యాపక బృందం, వైద్య సిబ్బంది దివిస్ ప్రతినిధులు ఎస్ సాయికృష్ణ,జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్‌:** 72 వ సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం సహకార సంఘం కార్యాలయం వద్ద అసిస్టెంట్ రిజిస్టర్ జే కమలా సహకార సంఘం జెండాను ఆవిష్కరణ చేశారు సంఘ కార్యదర్శి అందే ఉపేందర్ సంఘ సిబ్బంది రైతులు వందన స్వీకరణ చేశారు అనంతరం కమల మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో రుణ సౌకర్యాలు ఫర్టిలైజర్ తమ ఊరిలోనే అందుబాటులో ఉండటం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో బాల బాలికలు పాటలు, నాటికలు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. పలు చిన్నారులు నెహ్రూ వేషధారణలో వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని ఈ రోజు మా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నెహ్రు ఈ దేశానికి ఎంతో సేవ చేశారని మరియు ఆయనకు పిల్లలు అంటే అపారమైన ప్రేమ అని అందుకే ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యా యులు కడారి స్వామి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, పరిమళ, చంద్రకళ, రమాదేవి జిని, హసీనా, దివ్య, జ్యోతి, సుబి, సోనాలి, దివ్య, అఖిల, రేణుక, నవీన్ మరియు విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:** నల్గొండ క్యాంపు కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన 15,20,500ల రూపాయల చెక్ లను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి నేతృత్వంలో అమలు అవుతున్నాయని ఆయన చెప్పారు. సీఎం ఆర్ ఎఫ్ పథకం చాలా ఉపయోగకరమైన పథకమని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా పెదప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు.అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వైద్య కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ సమావేశం



**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:** నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమావేశమైంది. జిల్లాలో ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాలలో సంభవించిన ర్యాగింగ్ సంఘటనలపై చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె.సత్యనారాయణ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపల్ ఆర్ రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త సురేస్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటింటెంట్ అరుణకుమారి, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, హాజరయ్యారు.

# ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**నల్గొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** 58వ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు డా.యస్.ఆర్. రంగ నాదం చిత్రపటానికి, బాలల దినోత్సవం సందర్భంగా చాచానెహ్రూ,సరస్వతి చిత్రపటాలకు పూలమాలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగాజిల్లా గ్రంథాలయసంస్థ, అధ్యక్షుడు యం.ఎ. హఫీజాఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని టౌన్‌హాల్ సమీపంలో త్వరలో నూతన భవన శంకుస్థాప న చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు గాదె వినోద్ రెడ్డి,మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకులు గ్రంథాలయాన్ని వినియోగించుకుని ఉద్యోగాలు సాధించాలన్నారు.అనంతరం రిటైర్డ్ కలెక్టర్ చొల్లేటి ప్రభాకర్, మాట్లాడుతూ నేను చదువుకునే రోజుల్లో టీ.వీలు,ఇంటర్నెట్ లేని కాలంలో లైబ్రరీలో చదువుకుని ఐ.ఏ.యస్.సాదించానన్నారు. షార్ట్‌కట్ చదువులు పద్దూ, పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకురి రమేష్, మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, కత్తుల కోటి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ పార్టీది విజయం



**మునగాల,మేజర్ న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్లతో గెలుపొందిన సందర్భంగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణపవరం క్రాస్ రోడ్ లో బాణసంచాలు పేల్చుతూ స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బడుగు బలహీన వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేస్తుందని ప్రజలు నమ్ముతున్నారు,రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీది విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, అమర్, మట్టయ్య, కాలే సామిల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిలేపల్లి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు సాయి, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదర్ రావు, చింతకాయల నాగరాజు, పా ష, కోట ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్** :పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.హెచ్‌ఎంగా బి ధాత్రి, ఎంఈవోగా సిఏచ్ మనీష, కలెక్టర్‌గా బి సహస్ర, డీఈవోగా పి శ్రీజ ,వ్యవహరించారు.అనంతరం బాలల దినోత్సవ సందర్భంగా తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ గుత్త కవిత–గోపాల్ రెడ్డి లచే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉయ్యాల రమేష్ మాట్లాడుతు..నేటి బాలలే రేపటి మన భారతదేశ భవిష్యత్తు అని జవహర్ లాల్ నెహ్రూ ఎల్లప్పుడూ అనేవారని తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలం వెలిమినేడు పరిధిలోని రైతులతో ఆయిల్ పామ్ సాగు పై రైతులతో అవగాహన సదస్సు శుక్రవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ వరి కంటే ఎక్కువ లాభాలు ఆయిల్ పామ్ సాగు వలన పొందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కను ఒకసారి నాటితే నాలుగవ సంవత్సరం నుండి 35 సంవత్సరాల పాటు ప్రతినెల ఆదాయం తీసుకోవచ్చునని ఈ పంట సాగుకు ప్రభుత్వం నుండి సబ్సిడీలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్టర్ జ్యోతిర్మయి ,పతాంజలి సంస్థ మేనేజర్ వినయ్ కుమార్ ,మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, సింగిల్ విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్లు పిషాటి భీష్మారెడ్డి ,గంగాపురం భాస్కర్ గౌడ్, మామిడి శ్రీరాములు ,బోయపల్లి స్వామి, మాజీ సర్పంచ్ లు దేశబోయిన మల్లమ్మ, సామిడి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ గెలుపు నాలుగు కోట్ల ప్రజల తీర్పు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ గెలుపు నాలుగు లక్షల ఓటర్ల తీర్పు కాదు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల తీర్పని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు .యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించిన జూబ్లీ హిల్స్ గెలుపు సంబరాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర ,జిల్లా నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి,భరత్ కుమార్, బందారపు బిక్షపతి, ముకేర్ల మల్లేష్ యాదవ్, హేమేందర్,సత్యనారాయణ, అశోక్,శ్రీశైలం ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి.మండలం కల్మలచెరువు జిల్లా పరిషత్ పాఠశాల నందు నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగా ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 1985-86 సంవత్సరం వారు తమ స్కూల్ పై ఉన్న అభిమానంతో పాఠశాల యందు ఎక్కువ హాజరు శాతం ఉండి తమ పరీక్షల్లో ఎక్కువ మార్కులు పొంది ఆటపాటలు మండల జిల్లాస్థాయిలో అర్హత సాధించిన వారికి ఉత్తమ బహుమతులను విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వీరబాబు ద్వారా పూర్వ విద్యార్థులు వై వెంకట్ రెడ్డి. కె వెంకట్‌నారాయణ .తమ పూర్వ పదవ తరగతి విద్యార్థుల సహకారంతో ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని బాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

## కార్మిక నాయకుడి మరణం యూనియన్ కి తీరని లోటు

**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడలోని పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో పనిచేస్తున్న డ్రైవర్ షేక్ సైదా శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందడం ఏఐటియుసికి తీరని లోటని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మిల్లు డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు అన్నారు. తమ్మర బండపాలెంలోని షేక్ సైదా ఇంటి వద్ద మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిల్లు డ్రైవర్ల యూనియన్ కార్యదర్శి ఎస్ కే సైదా, యూనియన్ నాయకులు ముద్ర బోయిన నాగరాజు, నాగేశ్వరరావు, ఎస్ కె. మీరా, బాలుమియా, కొచ్చర్ల శీను, నాగేష్,వై శ్రీనివాస్ తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.ు

## ప్రజల భద్రత కోసం పోలీసుల పాత్ర కీలకం




**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** ప్రజల భద్రత కోసం పోలీసుల బాధ్యత ఎంతో కీలకమని సూర్యాపేట జిల్లా ఎస్పీ శుక్రవారం నరసింహ అన్నారు. శుక్రవారం ఆయన నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతూరోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు,గంజాయి అక్రమ రవాణా,హత్యలు, దొంగతనాలు వంటి కేసులను నిరోధించడంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోయే 2026 సంవత్స రానికి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.మూసి నదిలో ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలో ప్రమాదంలో పడిన బాలికను గ్రామస్థుల సహకారంతో రిస్క్ తీసుకుని బయటకు తీసుకువచ్చి ఆమె కుటుంబ సభ్యులకు చివరిసారి చూసే అవకాశం కల్పించినందుకు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ ను ఎస్పీ అభినందించారు.

## విద్యార్థులు చదువులో మంచి మార్కులు సాధించాలి




**తుర్కపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువులో మంచి మార్కులు సాధించి, భవిష్యత్తు లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, తుర్కపల్లి ఎస్సై మహమ్మద్ తక్కుయేద్దీన్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా,మాదాపూర్ గ్రామంలోని ఆదరణ చిల్డ్రన్ హోమ్ లో గల పిల్లలతో కేక్ కట్ చేయిం చి, స్టడీ మెటీరియల్, స్వీట్లు పంచి బాలల దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..పిల్లలను బాగా చదువుకొని సమాజంలో మంచి పేరు, మంచి స్థాయిలో ఉండేలా,బావి భవిష్యత్తుకు అడుగులు వేయా లని,కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గుగులోతు రవి నాయక్,షేక్ మీరా హుస్సేన్, చేతరాజు శ్రీను,నరసింహలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**కోదాడ, మేజర్ న్యూస్:** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, మహిళ జూనియర్ కాలేజీలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకటనారాయణ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల ఆవరణలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ గోవర్ధన్, క్యాంపస్ ఇంచార్జ్ రాయుడు, ఉపాధ్యాయులు కన్నయ్య, రవీందర్ నాయక్, విజయ్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి శుక్రవారం ప్రారంభించారు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి జాతీయ పతాకావిష్కరణ చేసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి. తెలంగాణ తల్లి చిత్రపటానికి. పూలమాల వేసి వారోత్సవాలు ప్రారంభించారు అనంతరం జరిగిన వారోత్సవాల ప్రారంభ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొని సమావేశ ప్రారంభానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటానికి. గ్రంథాలయ పితామహులు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి. పూలమాల వేసి ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు గ్రూప్స్ కి సంబంధించిన పుస్తకాలు కొనుగోలు చేయాలని సూచించారు అదేవిధంగా రూ.100/ చెల్లించి గ్రంథాలయంలో సభ్యులుగా చేరారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి ఎం సుధీర్ పోలిశెట్టి అనిల్ కుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాటూరి బాలేశ్వర్ రావు జంపాల అంజయ్య కరిపే నరసింహారావు అక్కినేనిపల్లి




నరసింహారావు పి శంకర్ రెడ్డి బట్టు రామచంద్రయ్య సల్లావుద్దీన్. కైరం కొండ వెంకటేష్ వడిచెర్ల కృష్ణ యాదవ్ ఎండి మజార్ చల్ల గురుగుల రఘుబాబు గుర్రాల శ్రీనివాసరావు మంగ ప్రవీణ్ పిట్టల బాలరాజు కొల్లూరు రాజు నాగారం శంకర్ బర్రె నరేష్ ఎండి ఉజయర్ సాయి జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులు రీడర్స్ భగయత్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం అతిధులందరిని శాలువతో సన్మానించారు.

## నేటినుంచి చేప పిల్లల పంపిణీ షురూ...

**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్ః** 2025- 26 సంవత్సరానికి సంబంధించిరాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో రాయితీతో అందజేస్తున్న చేప పిల్లలనునాగార్జునసాగర్ రిజర్వాయర్లో వొదిలే కార్యక్రమాన్ని నేటి నుంచి 17 తారీకు వరకు నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. రాజారాం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంబి, స్తారని, ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**తిరుమలగిరి మేజర్ న్యూస్ :**తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని లోని తేజ టాలెంట్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వీరునాయక్ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహనీయుల జీవితం బాల్యంలోనే మంచి విలువలు,క్రమశిక్షణ,సేవాభావం అలవరుచుకుంటేనే దేశాన్ని ముందుకు నడిపే మంచి పౌరులుగా ఎదగవచ్చు అని సూచించారు. అనంతరం బాలలకు ఆట పాటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, సంధ్య, తీక్షణ, స్వప్న, అనూష,శృతి,తిరుమలేశ్వరి,జాహిర్, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట కోత ప్రయోగం



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలం బొందుగుల గ్రామంలో సాగు చేసిన పంట ఉత్పత్తి దిగుబడి అంచనాలను సర్వేనెంబర్ 229, 458 లో వానాకాలం వరి పంట ఉత్పత్తి దిగుబడి అంచనాలను రూపొందించేందుకు అధికారులు గ్రామాల్లో పంటకోత ప్రయోగాలు కోత ప్రయోగాలు చేస్తున్నారు. జాతీయ శాంపిల్ సర్వే సంస్థ సీనియర్ గణాంకాధికారి రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం బొందుగుల గ్రామంలో పంట కోత ప్రయోగాలు చేశారు.5 మీటర్ల వెడల్పు,5 మీటర్ల పొడవులో వరి పంట కోత ప్రయోగం నిర్వహించగా 7 కిలోల 265 గ్రాముల దిగుబడి మరియు 8 కిలోల 366 గ్రాముల దిగుబడి రావడం జరిగింది, వానాకాలం వరి దిగుబడి అంచనాలను రూపొందించడానికి ఈ పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల గణాంక అధికారి శ్రీకాంత్ రెడ్డి, రైతు పయ్యావుల రాజశేఖర్,నారెడ్డి రాజమహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం




**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలోని పాఠశాలలో చాచా నెహ్రు జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ రకాల ఆటల పోటీలు, నృత్య ప్రదర్శనలు, వేషధారణలతో విద్యార్థులు అలరించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

## నేడు నార్కట్ పల్లి కి విద్యుత్ అంతరాయం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోదారులకు గమనిక: శనివారంఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు నార్కట్ పల్లి పల్లిలో కరెంటు అంతరాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏఈ చంద్రశేఖర్ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వైడనింగ్ వర్క్ లో భాగంగా రోడ్డు కి ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్స్ కరెంటు వైర్స్ షిఫ్టింగ్ చేయడానికి నార్కట్ పల్లి పవర్ సప్లై నిలిపి వేయడం జరుగుతుంది. కావున వినియోగదారులు గమనించి సహకరించగలరని ఆయన కోరారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**వలిగొండ, మేజర్ న్యూస్ః** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించారు దీంతో యాదాద్రి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఉప ఎన్నిక విజయం ప్రజా పాలనకు నిదర్శనమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి నాయకులు ఉలిపే మల్లేశం బత్తిని సహదేవ్ ఈతాప రాములు చెరుకు శివయ్య కొండూరు భాస్కర్ రేఖల ప్రభాకర్ వనగంటి రమేష్ జహంగీర్ కాసుల వెంకన్న కొండూరు సాయి ఉద్దగిరి భాస్కర్ బత్తిని వరుణ్ దేశబోయిన మల్లికార్జున్ పబ్బు ఎల్లయ్యపాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రాజపేట,మేజర్ న్యూస్:** బాలల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో,స్మార్ట్ విజన్ హైదరాబాద్ సహకారంతో రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 485 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోతంశెట్టి సుధార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు పలుగుల ఆగేశ్వర్,దకార్యదర్శి తవిటి వెంకట్ నారాయణ,మాజీ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు,పాశం పండరినాథ్, వైద్య సిబ్బంది మహేందర్,రమేష్,సాయి కిరణ్ మరియు పాఠశాల ఉపాధ్యాయలులు పాల్గొన్నారు.

## సహకార జెండా ఆవిష్కరణ

**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 72వ సహకార వారోత్సవాలను పురస్కరించుకొని సంఘ అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు సహకార జెండాను ఎగురవేశారు. అనంతరం సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, పురుగుల మల్లయ్య, తాళ్లపల్లి స్వామి, జిట్ట లక్ష్మయ్య, బండ పద్మ, ఐలయ్య, కారుపోతుల ముత్తయ్య, సంఘ కార్యదర్శి కె వరలక్ష్మి,సిబ్బంది పి నరహరి, జె సురేష్,సంఘ సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**కోదాడ, మేజర్ న్యూస్ః** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించిన సందర్భంగా కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ బాగ్దాద్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాంపాటి శ్రీను, పిడతల శ్రీను, ఖాజా గౌడ్, గంధం పాండు, భూక్య టింకు బాబు, ముస్తఫా, రాంబాబు, సంజీవ్, జానీ, ప్రవీణ్, కత్తి సైదులు, కారుమంచి శ్రీను, గంధం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం




**హాలియా, మేజర్ న్యూస్ః** భారత ప్రప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవం అనుముల మండలం చింతగూడెం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చిత్తశుద్ధితో లక్ష్య సాధనకు కృషి చేసినప్పుడే ఉత్తమమైన సమాజం నిర్మితమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా సాంస్కృతిక పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, యం. డి. పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, మోహియుద్దీన్, ఉమాదేవి పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని పలివెల గ్రామంలో శుక్రవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా పతంజలి సీనియర్ మేనేజర్ నర్రా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎకరానికి 57 మొక్కలను నాటుకోవచ్చని, వరి కంటే ఎక్కువ లాభాలు పొందవచ్చని, దీనికి ప్రభుత్వం తరపున సబ్సిడీ వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు ఒక్కసారి నాటితే 4 వ సంవత్సరం నుండి మొదలై 35 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అన్నారు.నల్గొండ జిల్లాలో ఇప్పటికే దిగుబడులు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో పలివెల వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ , మునుగోడు పాక్స్ సిఈఓ పాలకూరి సుఖేందర్ , మానిటరింగ్ అధికారి టి.రేణుక,మునుగోడు పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ పాలకూరి స్వామి, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# షాపుల్లో స్థిర ధరల బోర్డులు ఏర్పాటు చేయాలి

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**శుక్రవారం రోజుకార్యనిర్వహణాధికారి ఆదేశముల మేరకు దేవస్థానంలోని అన్ని షాప్ లీజ్ హెూల్డర్లతో సమావేశం నిర్వహించి అన్ని షాపుల్లో స్థిర ధరల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. . ఎటువంటి అధిక ధరలు లేదా నిర్ణీత ధరలకు విరుద్ధంగా విక్రయించడం అను మతించబడదన్నారు.భక్తులకు పారదర్శకసేవలు అందించడం ,మోస పూ రిత చర్యలను నివారించడం కోసం ఈ చర్యలు తీసుకోవడం జరిగినది. దీని అమలుపై దేవస్థానం తరచుగా తనిఖీలు నిర్వహిస్తుందన్నారు. అనుమ తించిన ప్రదేశంలో, అనుమతించిన వ్యాపారమే నిర్వహించాలి:ప్రతి లీజ్ హెూల్డర్ తనకు దేవస్థానం కేటాయించిన స్థలంలోనే వ్యాపారం నిర్వహిం చాలి. కేటాయించిన స్థల ముందు మార్గాలు లేదా పక్కనున్న షాపుల ప్రదేశా ల్లోకి ఎటువంటి ఆక్రమణ జరగకూడదన్నారు. షాప్ లీజ్ హెూల్డర్లు దేవ స్థానం అనుమతించిన, నమోదు చేసిన వ్యక్తులనే షాపులో పనిచేయించాలి. బాహ్య వ్యక్తులను నియమించడం, అనుమతి లేని వారిని పెట్టుకోవడం, లేదా షాపులను ఇతరులకు సబ్బు లీజ్ ఇవ్వడం పూర్తిగా నిషేధించబడింది. ఎటు వంటి ఉల్లంఘన జరిగినా, లీజ్ రద్దు వరకు చర్యలు తీసుకొనబడతాయి.ప్రతి



లీజ్ హెూల్డర్ దేవస్థానం రూపొందించిన లీజ్ నిబంధనలను ఎటువంటి మార్పు లేకుండా కచ్చితంగా అనుసరించాలి. పై సూచనలకు వ్యతిరేకంగా వ్యవహరించడం లేదా దేవాలయానికి విచ్చేసే భక్తులకు ఇబ్బందులు కలిగించడం వంటివి తీవ్రంగా పరిగణించబడుతుందన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నల్లగొండ, మేజర్ న్యూస్:**బాలల దినోత్సవం సందర్భంగా పీపుల్ పహాడ్ నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించి బాల బాలికలను ప్రోత్సహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గురువారావు సందేశాన్నిస్తూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి పౌరులుగా ఎదగాలని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ రెడ్డి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి ,ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శ్రీవారి సన్నిధిలో లక్ష్యం మంటపంలో ఉదయం సకల పుణ్య ప్రాప్తి కొరకు కార్తీకదీపం హవన మును నిర్వహించారు. అనంతరం సకాల భిష్టి సిద్ధికొరకు శ్రీ సత్యనారాయణ వ్రతమును ఆచరించారు పుబ్బ నక్షత్రం పురస్కరించుకొని శ్రీ ఆండాళ్ అమ్మవారికి నవకలశ పంచామృత అభిషేకాన్ని అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి ఈ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కనుల పండుగగా తిలకించారు సాయంత్రం స్వామివారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తులు గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య ఉత్సవ సేవను ఘనంగా నిర్వహిం చారు ఉత్సవ సేవ అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఉయ్యాలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అదేవిధంగా సాయంత్రం శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక సాములు నిర్వహించారు శుక్రవారం స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు భక్తులు దర్శించుకున్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద వేలం పాట

**కనగల్ మేజర్ న్యూస్.** మండలంలోని ధర్వేపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో వివిధ వస్తువుల విక్రయాలకు గాను 6 టెండర్ కం బహిరంగ వేలం శుక్రవారం నిర్వహించారు. ఇందులో రెండు వేలం పాటలకు మాత్రమే అధిక వేలం రాగా. మిగతా నాలుగు టెండర్లను వాయిదా వేయడం జరిగింది. ఈరోజు కొబ్బరికాయలు, పూలు పండ్లు వేలంకు సరైన వేలం రావడంతో కొబ్బరికాయలు అమ్ముకొని హక్కు నాకు శ్రీ మెరుగు హరీష్ గారు స్టేషన్ ఘనపురం జనగాం జిల్లా వాస్తవ్యులకు రూ 72 లక్షల 11,11 1 హెచ్చుపాట దారుడుగా పాటను దక్కించు ఉన్నాడు. గత సంవత్సరం ఈ పాట 65 లక్షలు 80000 ఉండగా ఈసారి 6,39,000 అధికంగా పాట రావడం జరిగిందని వివరించారు. పూలు పండ్లు అమ్ముకునే హక్కు వేలంపాట కూడా శ్రీ హరికిషన్ గారు స్టేషన్ ఘనపురం గ్రామం జనగామ జిల్లా వారు దక్కించుకున్నాడు ఈ సంవత్సరం రూపాయలు 11 లక్షల ఇరవై ఒక్క వేల 116 రూపాయలు వేలం పోయింది. గతంలో ఈ పాట 1360000 ఉండగా, ఈ సంవత్సరం. 3 లక్షల పదిహేను వేల16 రూపాయలు అధికంగా ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. మిగతా వేలం పాటలు సరైన వేలం పాట రాకపోవడంతో వాయిదా వేయడం జరిగిందని వివరించారు. టెండర్ కం వేలంకు నల్గొండ డివిజన్ దేవాదాయశాఖ పరిశీలకురాలు శ్రీమతి బి సుమతి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీరెడ్డి వెంకటరెడ్డి. ఆలయ కార్యాలయం అధికారి అంబటి నాగిరెడ్డి, ధర్మకర్తలు, సిబ్బంది చంద్ర య్య , నాగేశ్వరరావు,జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు నాగరాజు, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు..



**నూతనకల్,మేజర్ న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచాల కాల్చి మితా యిలు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి దోహదపడుతున్నాయన్నారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే విజయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,డిసిసి ప్రధాన కార్యదర్శి గుగు లోతు కృష్ణా నాయక్,జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న,బొడ్డుపల్లి అంజయ్య, పన్నాలమల్లారెడ్డి, అనంతుల శ్రీను,గుణగంటి వెంకన్న,జటంగి గణేష్ యాదవ్, మండల కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్,కొరివి గంగయ్య,మోహన్ నాయక్, బత్తిని వెంకటేష్,శ్రీకాంత్,మహేష్, శంభయ్య,పూజల పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**చిలుకూరు, మేజర్ న్యూస్:** భారతదేశ మొదటి ప్రధాన మంత్రి శ్రీ పండిట్ జోహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి బాలల దినోత్సవం శు క్రవారం ఘనంగా నిర్వహించారు బేతావోలు నారాయణపురం సీతారామపురం ఆచార్యుల గూడెం పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు అనంతరం ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎంపీడీవో మొక్కపాటి నరసింహా రావు ఎంఈఓ మాగి గురువయ్య బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు గుజ్జుల నరసింహారెడ్డి జనార్ధన్ సైదమ్మ ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషాదా రులతో ఆకట్టుకున్నారు పిఎంగా భూక్య పవన్ సీఎం గా రేష్మ మంత్రులుగా ఉడుం గీతిక మేకల జోసెఫ్ ఎమ్మెల్యేలుగా దొంతగాని గీత ఊటుకూరి ప్రణీత కలెక్టర్గా బాల బోయిన కుందన డీఈవోగా బెల్లంకొండ అక్షయ్ ఎంఈఓ గా భూక్య జీవన్ కుమార్ ఎంఆర్ఓ గా అమర గాని నివేదిత పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా బత్తిని యశ్వంత్ వారి వారి పాత్రలో ప్రతిభను కనబరిచారు ఈ ప్రిన్సిపల్ బెల్లంకొండ శ్రీనివాస్ ఉపాధ్యాయులు వాసు పాల్గొన్నారు

## చిన్నారుల కోసం కొత్త పథకం 'బాల భరోసా'

(మొదటి పేజీ తరువాయి)

ఒకవేళ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులు ఉంటే వాటి చికిత్స ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెల్లించేలా ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన( ఆర్ బి ఎస్ కే )రాష్ట్రీయ బాలల స్వస్థ యీా కార్యక్రమాన్ని కూడా ఈ పథకంలో విలీనం చేయనున్నారు. ఈ పథకం అమలను పర్యవేక్షించేందుకు తెలంగాణ సర్కార్ ఒక ప్రత్యేక సాఫ్ట్వేర్లను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా ప్రతి చిన్నారి వైద్య చరిత్ర, వారికి అందిస్తున్న చికిత్స, దాని పురోగతిని తప్పుడు తెలుసుకునే వీలుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది చిన్నారులకు చిన్న వయసులోనే మెరుగైన వైద్యం అందించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బలమైన పునాది పడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ పథకం తనలో అమలు కానుంది.

## రైతుల ఆర్థిక ప్రగతిలో సహకార వ్యవస్థ కీలకం



మునుగోడు,మేజర్ న్యూస్:రైతుల ఆర్థిక ప్రగతిలో సహకార వ్యవస్థ కీలకం భూమిక పోషిస్తుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.72వ సహకార వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం ఆవరణలో సహకార జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు గ్రామీణ అభివృద్ధికి అడ్డుగోడలుగా నిలుస్తున్నాయన్నారు. రైతులకు రుణ సదుపాయాలు, పంట పెట్టుబడి సహాయం, మార్కెట్ సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై పీఏసీఎస్ దృష్టి పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు దుబ్బ గోపాల్, సింగం వెంకన్న, కుతాటి బిక్షమయ్య, పెరమళ్ళ కృష్ణమ్మ, మేకల మల్లయ్య, మాదరబోయిన యాదయ్య, మార్తా మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు పాలకూరి నరసిం హ,పీఏసీఎస్ కార్యదర్శి పాలకూరి సుఖేందర్, సిబ్బంది నన్నూరి అశోక్ రెడ్డి, దుబ్బ పురుషోత్తం, స్వామినాథ్, తాటికొండ లింగస్వామి, పాల్గొన్నారు.

## సహకార జెండాను ఎగరవేసిన గుడిపాటి సైదులు




**తుంగతుర్తి మేజర్ న్యూస్:**సహకార సంఘ వారోత్సవాల సందర్భంగా తుంగతుర్తి రైతు సేవ సహకార సంఘ కార్యాలయంలో డి సి సి బి డైరెక్టర్ ,సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు సహకార జెండాను ఎగరవేసినారు. కార్యక్రమములో డైరెక్టర్లు మోడం శ్రీలత, పెండెం యాదగిరి, రామచంద్రు, బిక్షం రెడ్డి, రామ నర్సమ్మ, ఇదప్ప, రవీందర్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి యాదగిరి, సిబ్బంది మహేష్, ఉమేష్, రైతులు పాల్గొన్నారు.

# అత్యాధునిక మొబైల్ ఎఐ ఆధారిత ఎక్సరే,స్కానింగ్ క్యాంపు ప్రారంభం

**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:**పోలీస్ సిబ్బంది విది నిర్వహణే కాకుండా వారి ఆరోగ్య సంక్షేమం దృష్ట్యా ప్రత్యేక చొరవతో పోలీస్ సిబ్బంది,వారి కుటుంబ సభ్యులకు జిల్లా క్షయ నివారణ కేంద్రం సహకారంతో ఆధునిక ఏఐ టెక్నాలజీ తో కూడిన ఎక్సరే స్కానింగ్, ఇతర వ్యాధుల ఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లాపోలీస్ కార్యాలయంలోని ఆరోగ్య కేంద్రం నందు ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన పరికరాలతో ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈరోజునుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ మొబైల్ శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు. ఈ శిబిరంలో ఛాతి కి సంబంధించిన వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ ఆర్ డి.ఎస్పి శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, డాక్టర్ ప్రదీప్, రవి ప్రసాద్, జమాల్, సూపర్వైజర్ బి. అనిల్ కుమార్, ఎం సైదులు, వెంకటరెడ్డి, సయాదుద్దీన్, ఇనాయత్ అలీ,లెనిన్ పాల్గొన్నారు.




## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



**యాదగిరి కొండ,మేజర్ న్యూస్:**యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో ,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## బాలల హక్కులపై అవగాహన క్యాండీ షో

**మునుగోడు,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విత సంస్థ ప్రతినిధి ధనమ్మ హాజరై, చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కులు, విద్య ప్రాధాన్యత, బాల్యవివాహాల దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలనీ సూచించారు.అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులచే క్యాండీ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ గెలుపుపై విజయోత్సవ ర్యాలీ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్** :జూబ్లీహిల్స్ ఉపఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు, పుర మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మొగుదాల రమేష్ గౌడ్, ఈఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, గౌస్ ఖాన్, మండల పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ, మాజీ వార్డు కౌన్సిలర్లు సైదులు,షరీఫ్,బాలకృష్ణ,విజయ -సతీష్, మంజుల-శ్రీనివాస్, బత్తుల విప్లవ్ కుమార్, పాక చిరంజీవి, భార్గవ్ జంగయ్య, కరీం, ఏసు, శ్రీనివాస్, బండమీది వెంకటేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్‌లో సమస్యలు తెలుసుకున్న బీర్ల



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**.పాతగుట్ట రోడ్డు విస్తరణ కు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరారు .యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట నుండి పాతగుట్ట వరకు మార్నింగ్ వాక్ చేసి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పాతగుట్ట రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు.రోడ్డు విస్తరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు... యాదగిరిగుట్ట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు...ప్రజలందరికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సు డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

**మోత్కూర్, మేజర్ న్యూస్:** రైతులు లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద నే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏవో కీర్తి అన్నారు. యాసంగి పంటకాలం మొదలైనందున రైతులకు వ్యవసాయ శాఖ తరపున ముఖ్య సూచనలను శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.రసీదు తప్పకుండా తీసుకొని, పంటకాలం పూర్తి అయ్యే వరకు దాచి ఉంచాలాని,విత్తనాలు, అడుగు, పురుగు మందులు వ్యవసాయానికి సంబంధించిన ప్రతి ఒక్కటి లైసెన్సు ఉన్న డీలర్ వద్ద మాత్రమే తీసుకోవాలని, బయట నుంచి వచ్చిన అపరిచిత వ్యక్తులు అమ్మిన విత్తనాలను గాని,మందులను గాని తీసుకొని మోసపోవద్దని రైతులకు సూచించారు.విత్తనం మొలకెత్తని ఎడల రసీదు లేని విత్తనాలతో మోసపోయిన రైతులను ఏ విధంగా ప్రభుత్వం ఆదుకోలేదని తెలిపారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

## బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్త పరీక్ష శిభిరం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** చౌటుప్పల్ ప్రఖండలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హుతాత్మా దివస్ బజరంగ్దళ్ కొఠారీ సోదరుల బలిదానం, దదీచీ మహర్షి బలిదానాలను స్మరించుకుంటూ ఈ సందర్భంగా రక్త పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో యువకులకు రక్త పరీక్ష నిర్వహించి నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అధిదిగా బజరంగ్దళ్ తెలంగాణ రాష్ట్ర సహా సంయోజక్ కన్నెబోయిన వెంకట్, భువనగిరి జిల్లా విశ్వహిందూ పరిషత్ సేవా ప్రముఖ్ మహిపాల్ రెడ్డి, బజరంగ్ దళ్ భువనగిరి జిల్లా సహా సంయోజక్ గోగు రవి బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ లో 72వ సహకార వారోత్సవాలు

**తిరుమలగిరి మేజర్ న్యూస్:** పిఎసిఎస్ తొండ లో 72వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకారం చైర్మన్ పాలేపు చంద్ర శేఖర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ బడేసాబ్, డైరెక్టర్లు బానోతు కిష్టు నాయక్,రావుల సత్తయ్య లోడే అవిలయ్య, వంగాల స్వర్ణలత సీఈవో విజయకృష్ణారెడ్డి సిబ్బంది సర్వన్, మల్లేష్, యాకస్వామి వెంకటయ్య,మధు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్:**విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని , ఉద్యోగ ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వృత్తి నైపుణ్యం పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్ ,ట్రైనింగ్ లెర్నర్ కిట్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదిత వోకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్" మరియు బిఓఎస్ సీహెచ్ స్కిల్ ఇండియా బ్రిడ్జ్ సెంటర్ బెంగళూరు వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణా కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆకట్టుకున్న వేస్ట్ టు వెల్త్ తయారీ వస్తువులు

**కోదాడ, మేజర్ న్యూస్:** నేషనల్ గ్రీన్ క్రాప్స్ (ఎన్ జి సి) ఆధ్వర్యంలో శుక్రవారం పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్జిసి రాష్ట్ర బాధ్యులు రాజశేఖర్, ఉమారాణి,ఎం యు సలీమ్ షరీఫ్ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన వినూత్నమైన వేస్ట్ టు వెల్త్ తయారీ వస్తువులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. బాలల దినోత్స వం సందర్భంగా కోదాడ పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన క్విజ్,డిబేటింగ్, వ్యాసరచన పోటీలలో పీఎం శ్రీ బాలురమ్మతపీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులను మెమొంటోలు సర్టిఫికెట్లతో అభినందించారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్ ,ఎంపిడిఓ



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని కొంపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మునుగోడు తహసిల్దార్ నేలపట్ల నరేష్, మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి లు ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించినారు. విద్యార్థులకు అందించే భోజన నాణ్యత, పౌష్టికాహార ప్రమాణాలు, వంటశాలలో ఉన్న పరిశుభ్రత, నిల్వ సామగ్రి, మెనూకు అనుగుణం గా ఆహారం వండుతున్న తీరును సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్న వారు భోజనం రుచి, నాణ్యత, పరిమాణం విషయాల్లో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ బాబా, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామీ,ఉపాధ్యాయులు బోయపల్లి శ్రీకాంత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ,గడ్డం వెంకయ్య,అన్నమేరి,రెడ్డిమాస్ మరియ బత్తుల శ్రీనివాసరావు, శంకు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కాంగ్రెస్ దే

**మేజర్ న్యూస్, పీఏ పల్లి:** ప్రస్తుతం భవిష్యత్తు మొత్తం కాంగ్రెస్ పార్టీదే విజయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి వెంకటరెడ్డి అన్నారు జూబ్లీహిల్స్ ఎన్నికల విజయంపై శుక్రవారం నాడు సాయంత్రం పీఏ పల్లి మండల కేంద్రంలో విజయోత్సవ కార్యక్రమంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జరుపుకున్న సంబరాలు డాన్సులు టపాసులు కాల్చడం చూడముచ్చట కల్పించినవి జూబ్లీహిల్స్ విజయం కాక భవిష్యత్ తరం మొత్తం కాంగ్రెస్ పార్టీదే విజయ పతాకం ఎగర పోతుందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమక్షము పథకాలు రాష్ట్ర ప్రజలను ఆకర్షింపచేస్తున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో లాభదాయకమైనవని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ పీఏ పల్లి చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సైదమ్మ పేర్ల లక్ష్మయ్య మాజీ సర్పంచ్ ముత్తయ్య డి శ్రీనివాస్ ఎన్ రామస్వామి బి కోటి రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.